ఆగని మొరం అక్రమ రవాణా

లారీలో మొరం పోస్తున్న ఎక్స్‌కవేటర్

మొరం తవ్వుకుపోగా ఏర్పడిన గుంతలు

- బొప్పారం శివారు ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా తవ్వకాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న రైతులు, ప్రజలు

నెన్నెల, జనవరి 13 : నెన్నెల మండలం బొప్పారం గ్రామ సమీపంలోని సర్వే నం 674లో గల ప్రభుత్వ భూమిలో మొరం తవ్వకాలు ఆగడంలేదు. మూడు రోజులుగా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా సదురు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పత్తి చేన్ల మధ్య నుంచి మట్టి తవ్వుకుపోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. నిత్యం 50 నుంచి 60 ట్రిప్పుల లారీల్లో మొరాన్ని తరలిస్తున్నారు. వాటి నుంచి వచ్చే దుమ్మంతా చేన్లపై పడి పత్తి నల్లబడుతుననదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క లారీలో దాదాపు 20 క్యూబిక్ మీటర్ల వరకు మొరం తరలిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై నెన్నెల తహసీల్దార్ సబ్బ రమేశ్‌ను వివరణ కోరగా, అనుమతులు లేకుండా లారీల్లో మొరం తవ్వుతున్న ప్రభుత్వ భూమి వద్దకు వెళ్లి, విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాఠశాల విద్యలో మార్పులు చేయాలి

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న

జన్నారం, జనవరి 13 : పాఠశాల విద్యావిధానంలో మార్పులు చేయాలని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తగ్గుతున్నదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే పాఠశాల మనుగడ, ఉపాధ్యాయుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పాఠశాల నిర్వహన లోపాలతో ఇలాంటి పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనా అభ్యాసనపై పర్యవేక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రగతిపై నెలకోసారి సమీక్షించాలని, విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బీ ప్రకాశ్ నాయక్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అర్ శ్రీనివాస్, బీ రాజన్న, జిల్లా గౌరవాధ్యక్షుడు జాడి ప్రభాకర్, మండలాధ్యక్షడు టీ గోపాల్, సంఘ బాధ్యులు బీ రవీందర్, దుర్గం రాజలింగు, జాడి రాజలింగు, రాజు, ధర్మయ్య దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి సన్మానం

సూరిబాబును సన్మానిస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి, జనవరి 13 : రైలు ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడిన మందమర్రి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు సూరిబాబును సోమవారం స్థానికి టీబీజీకేఎస్ కార్యాలయంలో నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. సూరిబాబు నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్తున్న తన కూతురు, అల్లుడిని రైలు ఎక్కించేందుకు రామకృష్ణాపూర్ స్టేషన్‌కు వెళ్లాడు. సికింద్రాబాద్ వెళ్లాల్సిన రైలు ప్లాట్‌ఫాంపై ఆగి ఉన్నది. ప్రయాణికులు ఎక్కారు. వారితో పాటు సూరిబాబు కూతురు, అల్లుడు ఎక్కారు. కదులుతున్న రైలును ఓ ప్రయాణికుడు ఎక్కబోయి ప్రమాదవశాత్తు కాలుజారి ప్లాట్‌ఫాంపై నుంచి రైలు కింద పడబోయాడు. గమనించి సూరిబాబు ఆలస్యం చేయకుండా ధైర్యంగా బాధితుడిని పైకి లాగి కాపాడాడు. ఈ క్రమంలో తానుకూడా ప్రమాదం బారిన పడే పరిస్థితి ఏర్పడిందని, అదృష్టవశాత్తు ఇద్దరం బతికి బయటపడ్డామని సూరిబాబు తెలిపాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు ఓ రాజశేఖర్, బడికెల సంపత్‌కుమార్, తిరుపతి రెడ్డి, ఎండీ అబ్బాస్, మేడిపల్లి మల్లేశ్, సీపెల్లి సాగర్, ముస్తఫా పాల్గొన్నారు.

గోదా రంగనాయక స్వామి కల్యాణం



గోదా రంగనాయక స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దండేపల్లి, జనవరి 13 : దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయక స్వామి కల్యాణం వైష్ణవ సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం అర్చకులుభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు రఘుస్వామి, సంపత్ స్వామి, వేదపారాయణదారు నారాయణశర్మ పాల్గొన్నారు.

'మాలలపై ఇప్పుడు సోయి పడ్డదా వివేక్?'

భీమారం, జనవరి 13 : 'మాలల మీద ఇప్పుడు సోయి పడ్డాదా..?, ఇప్పటి వరకు ఏం న్యాయం చేసినవని ఇప్పుడు మాలల కార్డు పట్టుకున్నావ్..?' అని ఆ పొలిటికల్ జేఏసీ ప్రశ్నించింది. భీమారం మండల కేంద్రంలో పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్‌చార్జి రేగుంట చంద్రశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు-వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. వివేక్, వినోద్, వారి కొడుకు వంశీ ఎమ్మెల్యేలుగా, ఎంపీగా ఉన్నారని, కనీసం మాలల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. అన్ని కులాలు మాదిగ వర్గీకరణకు అనుకులంగా ఉన్నాయని, కానీ వివేక్ అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయన్ని మాలలు గ్రహించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జి కలగూర రాజ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంత్రి మల్లేశ్ మాదిగ, మండల ఎంఎస్పీ ఇన్‌చార్జి గాలిపెల్లి సత్యనారాయణ, మండల నాయకులు వేల్పుల సత్తి, నాయకులు పోడెటి రవి, గాలిపెల్లి నాగభూషణం, తైదల రాజన్న, కలగూర తిరుపతి, జలంపల్లి సమ్మయ్య, చింతం తిరుపతి, డప్పు కళాకారులు గాలిపెల్లి రాజయ్య, గాలిపెల్లి లక్ష్మీనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

కేక్ కట్‌చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 13 : ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని క్లబ్‌లో సోమవారం సభ్యులతో కలిసి అధ్యక్షుడు ఉబెడ్ బిన్ యాహియా ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి విశాల్, ట్రెజరర్ శ్యామ్, జోనల్ చైర్మన్ శంకర్, డైరెక్టర్లు వెంకట రమణారెడ్డి, వినాయక్ రావు, వెంకన్న, శంకర్ సభ్యులు హకీమ్, భీంరావ్ పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో అభివృద్ధి

కెరమెరి : అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కెరమెరి, జనవరి 13 : విల్లంబుల వీరుడి పోరాట స్ఫూర్తితో అభివృద్ధి చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. జోడేఘాట్‌లో రూ.4.96 కోట్లతో పర్యాటక అభివృద్ధి పనులకు సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎమ్మెల్సీ విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్‌తో కలిసి భూమి పూజ చేశారు. జోడేఘాట్ ప్రాంతాన్ని చారిత్రాత్మక టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామనానరు. అనంతరం ఆదివాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ తిరుపతి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నాయకులు ఆత్రం లక్ష్మణ్‌రావ్, మునీర్ అహ్మద్, ఆత్రం సుగుణ, కుమ్రం భీంరావ్, శ్యాం నాయక్, సంబంధిత శాఖల అధికారులు, కుమ్రం భీం మనువడు కుమ్రం సోనేరావ్, గ్రామ పటేల్ పెందూర్ రాజేశ్వర్, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్చ్ గేట్ నిర్మాణానికి భూమిపూజ

రెబ్బెన, జనవరి 13 : రెబ్బెన మండలం గంగాపూర్‌లోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆర్చ్ గేట్ నిర్మాణానికి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ముందుగా గోలేటి సింగరేణి గేస్ట్‌హౌస్‌కు రాగా, కలెక్టర్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఏఎస్పీ చిత్తరంజన్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ లావుడ్య రమేశ్, తహసీలాదర్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో శంకరమ్మ, ఈవో బాపిరెడ్డి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 13 : ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు, కలెక్టర్, ఎమ్మెల్సీ, అదనపు కలెక్టర్లతో కలిసి భూమి పూజ చేశారు.

ముగిసిన ఖేలో ఇండియా ఫుట్‌బాల్ పోటీలు

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ జట్టుకు షీల్డ్ అందజేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

రామకృష్ణాపూర్, జనవరి 13 : రామకృష్ణాపూర్ ఠాగూర్ మైదానంలో నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా' తెలంగాణ స్థాయి అండర్-13 బాలికల ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు సోమవారం ముగిశాయి. మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్‌రావు, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణతో పాటు లీడర్‌షిప్ అలవడుతుందన్నారు. పోటీల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, ఎస్వోటూ జీఎం విజయప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గద్దెరాజు, సివిల్ డీవైఎస్ఈ శ్రీధర్, ఎస్ఐ రాజశేఖర్, నాయకులు శ్రీనివాసులు, పల్లెరాజు పాల్గొన్నారు.

విజేతలు..

ఐదు మ్యాచ్‌లలో తలపడి.. ఐదు మ్యాచ్‌లలో గెలిచిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ (హైదరాబాద్ హకీంపేట) జట్టు చాంపియన్‌గా నిలిచి ప్రథమ బహుమతి గెలుచుకుంది. 4 మ్యాచ్‌లు గెలిచిన ఉమెన్స్ ఫుట్‌బాల్ క్లబ్ (హైదరాబాద్) ద్వితీయ, 3 మ్యాచ్‌లు గెలిచిన పీకేఆర్ లెవన్ స్టార్ ఫుట్‌బాల్ క్లబ్(ఉమ్మడి ఆదిలాబాద్) జట్టు తృతీయ బహుమతి సాధించింది. కేర్ ఫుట్‌బాల్ అకాడమీ (నిజామాబాద్)జట్టుకు అలాఫ్‌ఖాన్ ట్రోఫీ అందజేయగా, బెస్ట్ ఫెయిర్ ప్లే జట్టుగా ట్విన్ సిటీస్ (హైదరాబాద్), బెస్ క్రమశిక్షణ జట్టుగా గజ్వేల్ ఫుట్‌బాల్ అకాడమీ(సిద్దిపేట్) జట్లకు బహుమతులు అందజేశారు.

ప్రమోషన్ పత్రాల అందజేత

శ్రీరాంపూర్, జనవరి 13 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గనిపై సోమవారం కార్మికులకు కేటగిరీ ప్రమోషన్ ప్రతాలను ఇన్‌చార్జి మేనేజర్ సంతోష్‌రావు అందజేశారు. అలాగే సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ఉద్యోగోన్నతి పొందడమంటే మరింత బాధ్యత పెరిగినట్లుగా గుర్తించాలని కోరారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతకు కృషిచేయాలని కోరారు. ఈ సంస్థ కార్మికులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. సింగరేణిలో ఉద్యోగం దొరకడం యువ కార్మికులు అదృష్టంగా భావించాలని సూచించారు. కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, పిట్ కార్యదర్శి మారెపల్లి సారయ్య, అండ ర్ మేనేజర్ రవీందర్, శశాంక్, ఈఈ ప్రవీ ణ్, రమేశ్, సీనియర్ పీవో సంతన్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

మందమర్రి, జనవరి 13 : మారుమూల గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషిచేయాలని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ పేర్కొన్నారు. మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గల శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో పంచముఖి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలస్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం దేవేందర్ బహుమతులను అందజేశారు. ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, టీమ్ పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృష్ణచైతన్య ఆచార్య, శ్రీకర్ ఆచార్య, శంకర్‌రావు, అసోసియేషన్ చైర్మన్ ఈగ కనకయ్య, ఆర్బిటర్ కల్పన, ఆర్గనైజర్స్ రవీందర్, శివకృష్ణ, సమ్మయ్య, వామన్ రావు, శృతి తదితరులు పాల్గొన్నారు.

నలుగురి బైండోవర్

కన్నెపల్లి, జనవరి 13 : కోడి పందేలు, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం హెచ్చరించారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన గొలుసుల మహేందర్, కారెం రాజేశ్, బాగాల మల్లేశ్, గాజిరెడ్డి వెంకటేశ్‌ను సోమవారం డిప్యూటీ తహసీల్దార్ జోగయ్య ఎదుట బైండోవర్ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, జూదం నిర్వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



తాండూర్ : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తాండూర్, జనవరి 13 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తాండూర్ యూత కమిటీ ఆధ్వర్యంలో తాండూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. మహిళలు అందమైన రంగవల్లులు వేశారు. మహిళలకు టగ్ ఆఫ్ వార్, యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

కన్నెపల్లి, జనవరి 13 : భీమిని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరీలక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం వడాల గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రమీల(ప్రథమ), నిరోష(ద్వితీయ), మౌనిక(తృతీయ) బహుమతులు గెలుచుకోగా, భీమిని ఎస్ఐ విజయ్‌కుమార్ అందించారు. న్యాయ నిర్ణేతలుగా మహిళా కానిస్టేబుల్ మహేశ్వరి, దీపిక, బొలిశెట్టి సౌందర్య, మౌనిక వ్యవహరించారు. పోతురాజుల రాజయ్య, పోతురాజుల లక్ష్మణ్, బానేశ్, సాయి, గంగారాం, పెంటు, మల్లయ్య, శ్రీనివాస్, సంతోష్, నవీన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ

విజేత ఎసన్‌వాయి జట్టుకు నగదు, ట్రోఫీ అందిస్తున్న కోలి వేణుమాధవ్‌రావు

వేమనపల్లి, జనవరి 13 : వేమనపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కోలి వేణుమాధవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీ సోమవారం ముగిసింది. 35 జట్లు పాల్గొనగా, కోటపల్లి మండలం ఎసన్‌వాయి జట్టు విజేతగా.., వేమనపల్లి జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలతో పాటు ట్రోఫీ అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోలి వేణుమాధవ్ రావు మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్, నాయకులు కుబిడె మధూకర్, ఉప్పులపు సాయి, బాపు, రాజలింగు, మొండి, సత్యం, రమేశ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

మంచిర్యాలటౌన్, జనవరి 13 : దుర్గం పోశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మం చిర్యాలలోని బైపాస్‌రోడ్‌లో డీఆర్ బాక్స్ క్రికెట్ టోర్నీ మూడురోజుల పాటు ఉత్సాహంగా కొనసాగింది. పట్టణంతోపాటు, చుట్టు పక్కల ప్రాంతాల నుంచి 32 జట్లు పా ల్గొన్నాయి. మంచిర్యాలకు కొత్తగా తీసుకువచ్చిన ఈ బాక్స్ క్రికెట్‌పై మక్కువ చూపుతున్నారని, ఎలాంటి ప్రచారం లేకుండానే 32 జట్లు పాల్గొనడమేం ఇందుకు నిదర్శనమని ట్రస్టు చైర్మన్ దుర్గం రాజేశ్ అన్నారు. విజేతలుగా నిలిచిన జట్ల(విన్నర్ మీజీపూర్స్, రన్నర్ అశ్విక్11)కు పట్టణ ఎస్ఐ ప్రవీణ్ బహుమతులు అందించారు.

వైకుంఠధామం పనుల పరిశీలన

మంచిర్యాలటౌన్, జనవరి 13: మంచిర్యాల పట్టణంలోని మార్కెట్‌రోడ్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ, గోదావరి తీరాన నిర్మిస్తున్న వైకుంఠధామం నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పరిశీలించారు. గడువులోగా వైకుంఠధామం పనులు పూర్తిచేయాలని, నాణ్యత విషయంలో రాజీపడవద్దని అధికారులకు సూచించారు. అన్ని వసతులతో వైకుంఠధామం నిర్మాణం పూర్తవుతుందని, త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం మార్కెట్‌రోడ్, ఆర్బీరోడ్, గంగారెడ్డిరోడ్, మెయిన్‌రోడ్‌లలో పర్యటించిన ఆయన, రోడ్డు ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ ఇంజినీర్ మసూద్ అలీ, ఏఈ రాజేందర్, నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

పెంచికల్‌పేట్, జనవరి 13 : క్రీడలతోనే శారీరక దృఢత్వంతో పాటు, మానసికోల్లాసం కలుగుతుందని ఎస్ఐ కొమురయ్య పేర్కొన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చేడువాయి గ్రామానికి చెందిన యువకులకు శనివారం వాలీబాల్ కిట్ అందజేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు వ్యక్తికి గుర్తింపును తీసుకొస్తాయన్నారు. నాయకులు శ్రీనివాస్, ఎస్కే బాబు, సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

కండ్లద్దాల పంపిణీ

నెన్నెల, జనవరి 13 : గంగారం గ్రామంలో గత డిసెంబర్‌లో నిర్వహించిన శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కండ్లద్దాలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ శ్రీమతి దేవి, నాయకులు గట్టు మల్లేశ్, తోట శ్రీనివాస్, చెన్నూరి శంకరయ్య, గట్టు బానేశ్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడుతున్న పలువురి అరెస్ట్

జైపూర్, జనవరి 13 : జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కిష్టాపూర్ గ్రామ శివారులో సోమవారం కోడి పందేలు ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. కిష్టాపూర్ గ్రామంలో కోడి పందేలు ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ.43,220తో పాటు రెండు రెండుకార్లు, మూడు బైక్‌లు, 8 సెల్‌ఫోన్లు, రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గోదావరిఖని పట్టణానికి చెందిన అంజిరెడ్డి, చందుపట్ల తిరుపతిరెడ్డి, పోతనకాలనీకి చెందిన దాసరి మనోహర్, సుందిల్ల గ్రామానికి చెందిన మందల కృష్ణారెడ్డి, కిష్టాపూర్ గ్రామానికి చెందిన రమేశ్, ఎన్‌రెడ్డి రాజేశ్, ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన భీముని కృష్ణ, దుబ్బపల్లి గ్రామానికి చెందిన కామెర అభిలాష్, మంథనికి చెందిన సమ్మయ్య, ముస్త్యాలకు చెందిన వేల్పుల రాజు, గుంజపడుగ గ్రామానికి చెందిన బాలబద్ర కార్తీక్, గడ్డంపల్లికి చెందిన మందల రవీందర్ ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ దాడిలో సిబ్బంది ఆర్ మల్లయ్య, ప్రసాద్, బాపు పాల్గొన్నారు.

నలుగురు పేకాట రాయుళ్లు..

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 13 : మండలంలోని సబ్బపెల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు హాజీపూర్ పోలీసులు తెలిపారు. ఆదివారం గ్రామ శివారులో కొందరు నగదుతో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేయగా, పెద్దంపేట గ్రామానికి చెందిన ఆనేవని రాజయ్య, గొల్ల తిరుపతి (కర్ణమామిడి), దొనబండ ప్రాంతానిక చెందిన తుమ్మ కొమ్మ ప్రసాద్, కొంక భూమయ్య పట్టుబడినట్లు, టీకానపల్లికి చెందిన రవి, దొనబండకు చెందిన మేకల రమేశ్ పారిపోయినట్లు పేర్కొన్నారు. వారి నుంచి రూ.41,150, పేక ముక్కలను స్వాధీనం చేసున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ప్రమాదవశాత్తు పత్తికి నిప్పు

కౌటాల, జనవరి 13 : మండలంలోని గుడ్లబోరి గ్రామానికి చెందిన ఎవ్‌గడే మారుతి ఇంట్లో నిల్వ చేసిన పత్తికి సోమవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకున్నది. మారుతి తండ్రి చరణ్‌దాస్ ఆదివారం రాత్రి మృతి చెందగా, కుటుంబ సభ్యులంతా అంత్యక్రియలకు వెళ్లారు. అనంతరం ఇంటికి వచ్చేసరికి 20 క్వింటాళ్ల పత్తికి నిప్పంటుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే మంటలను ఆర్పారు. అప్పటికే 10 క్వింటాళ్ల వరకు పత్తి కాలిపోయింది. ఒక దిక్కు ఇంటి పెద్ద మృతి, మరో దిక్కు ఇంట్లో ఉన్న పత్తి కాలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

కాసిపేట, జనవరి 13 : కాసిపేట మండల కేంద్రానికి చెందిన కాసిపేట గ్రామ మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం బుగ్గ దేవాలయంలో స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. బుగ్గ దేవాలయ పరిసరాల్లో ప్లాస్టిక్‌ను నిషేధించడంతో పాటు, పర్యావరణ రక్షణలో భాగంగా రాపర్తి పద్మ, వెంకటేశ్ దంపతులు, ఊటూరి సాయి కుమార్ 50 పేట్లు, 100 గ్లాసులు అందించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి

దండేపల్లి, జనవరి 13 : దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముత్తె రాజమల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. గతంలో కన్నెపల్లి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. మృతిపై దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల్లోని వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఓయూ జేఏసీ కార్యదర్శిగా వంశీ

నస్పూర్, జనవరి 13 : ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా మంచిర్యాలకు చెందిన చేరాల వంశీ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం చైర్మన్ దుర్గం భాస్కర్, వైస్ చైర్మన్ శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన వారికి చేరాల వంశీ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

సీసీసీ నస్పూర్, జనవరి 13 : పీఆర్టీయూ టీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చ మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశం ఈ నెల 12న సీసీసీ నస్పూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో బచ్చ మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సోమవారం ప్రకటించారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధిష్టానానికి మోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

మాలీ సంఘం అధ్యక్షుడిగా వాసు

వాంకిడి, జనవరి 13 : మాలీ సంక్షేమ సంఘం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వాంకిడి మండలం ఖిర్డీ గ్రామానికి చెందిన సెండే వాసు ఎన్నికయ్యారు. రెబ్బెన మండలం నవేగాం గ్రామంలో ఆదివారం మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన మాలి సంక్షేమ సంఘం జిల్లా, మండల, గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

కళాకారులకు అవార్డులు

దండేపల్లి, జనవరి 13 : దండేపల్లి మండలం చింతపెల్లి గ్రామానికి చెందిన ఆవునూరి సత్తయ్య సాంస్కృతిక రంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా నంది అవార్డు లభించింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదర్శ కళా సేవా సంస్థ 25వ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ రత్న, నంది అవార్డుల ప్రధానోత్సవం చేశారు. నేర్నాల కిషోర్, అంతడుపుల రమాదేవి, రేలారేరేలా రవి చేతులు మీదుగా అవార్డుతో పాటు, ఆదర్శ రత్న బిరుదు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు లింగంపెల్లి రాజలింగం, కొండుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి కిషన్‌కు..

కాసిపేట, జనవరి 13 : కాసిపేట మండలం ముత్యంపల్లికి చెందిన తెలంగాణ ధూంధాం కళాకారుడు చొప్పదండి కిషన్ నంది అవార్డును కైవసం చేసుకున్నారు. మంచిర్యాలలో నిర్వహించిన ఆదర్శ కళా సేవా సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో అందుకున్నారు. సినీ రచయత తెల్లం మురళి మధు, నేర్నాల కిషోర్, అంతడుపుల రమాదేవి, రేలారేరేలా రవి చేతుల మీదుగా కిషన్ అవార్డును స్వీకరించారు.

రామ్‌టెంకి ప్రభాకర్‌కు..

పెంచికల్‌పేట్, జనవరి 13 : పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడకు చెందిన రామ్‌టెంకి ప్రభాకర్ తనదైన శైలిలో పల్లె పాట పాడి, అవార్డు దక్కించుకున్నాడు. ధూంధాం కళాకారులు నేరెళ్ల కిషోర్, నాగరాజు చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నాడు. మండలవాసులు శుభాకాంక్షలు తెలిపారు.